


ప్రభాత **సూర్య** PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
7-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 209

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

### అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం

### పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని


2లో

## చంద్రుడి కక్ష్యలోకి ఆర్టెమిస్-2 మిషన్

### నేటి తెల్లవారు జామున చేరుకునే ఛాన్స్

**వాషింగ్టన్, ప్రభాత సూర్య :** చంద్రుడిని చుట్టి వచ్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 మిషన్ మరి కొన్ని గంటల్లో సరికొత్త రికార్డు నెలకొల్పనుంది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఒరాయన్ వ్యోమనౌక ఇప్పటికే చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావం పరిధిలోకి వెళ్లింది.

2లో





# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

### తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

### బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి

- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**ఆదిలాబాద్, ప్రభాత సూర్య :** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు.

2లో

## ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు

### ఈ యేడాది ఆకుపచ్చ రంగులో సారె

### పిప్రి సభలో సిఎం రేవంత్ ప్రకటన

## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

### ఏ మేరకు అమలు చేశారు ప్రజలను అడగండి

### కేరళకు వెళ్లి అబద్దాలు ప్రచారం చేయడం కాదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



2లో

## యుద్ధం ముగించే దిశగా చర్యలు

### 45రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన

### అంతర్జాతీయ మీడియాలో కథనాలు

### ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ

### దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్



## మధురై కోర్టు సంచలన తీర్పు

### తమిళనాడులో తండ్రీకకొడుకుల లాకప్‌డెత్ కేసు

### 9మంది పోలీసులకు మధురై కోర్టు ఉరిశిక్ష ఖరారు

**చెన్నై, ప్రభాత సూర్య :** లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసుకలు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన

2లో



## హామీలను అమలు చేసిన ఘనత మాది

### పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం

### మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క

**ఆదిలాబాద్, ప్రభాత సూర్య :** అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు.



## నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

### భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం

### నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి

- నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి
- గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం
- మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు

2లో

చంద్రబాబు చేతిలో

## ఐదూళ్ల భవిష్యత్

### భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం

### మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు

### మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య

**భద్రాచలం, ప్రభాత సూర్య :** భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు.

7లో





## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

### ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

### 47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్

**అమరావతి, ప్రభాత సూర్య :** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

# మధురై కోర్టు సంచలన తీర్పు

తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు. నాటి నుంచి ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

## నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

అనంతపురం,ఏప్రిల్ 6(ఆర్ఎన్ఎ): బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు.

# ఆదిగాబాద్‌కు గోదావరి నీరు పారిస్తాం



ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

**నల్లగొండ, ప్రభాత సూర్య :** కేరళం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెప్పడం తప్ప, అక్కడ రేవంత్‌ను చూసి ఓటేసేదెవరిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని నిరూపించగలరా అని సవాల్ చేశారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రజలకు ఇచ్చిన హామీలపై సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కవ కాలం ప్రజల్లో నిలువలేరని అన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రేవంత్ మన పరువు తీస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాడని వివరించారు. గజ్వేల్‌లోని మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్న దన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారని అన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధి ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు

**ఆదిలాబాద్, ప్రభాత సూర్య :** గత ప్రభుత్వాల హయాంలో పంపిణీ చేసిన చీరల రంగులు, నాణ్యతపై ప్రజల్లో భిన్నభిప్రాయాలు ఉండేవని గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం మహిళల మనసు గెలుచుకునేలా కొత్త నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో జరిగిన భారీ బహిరంగ సభలో మహిళా లోకానికి బతుకమ్మ శుభవార్త చెప్పారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం ఇచ్చే చీరలు కేవలం వస్త్రాలు మాత్రమే కాదని.. అవి పుట్టింటి వారు ప్రేమతో పెట్టే 'సారె' అంత పవిత్రమైనవని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గతంలో పాలపిట్ట రంగు చీరలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి అంతకంటే ఆకర్షణీయమైన, మహిళలకు ఎంతో ఇష్టమైన 'చిలుక పచ్చ' రంగు చీరలను అందించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేకమైన చిలుక పచ్చ రంగు చీరలను వచ్చే డిసెంబర్ నెలలో పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పండగలు, శుభకార్యాల సమయంలో ఆడబిడ్డలు గర్వంగా ధరించేలా నాణ్యమైన చీరలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## హామీలను అమలు చేసిన ఘనత మాది

తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

## యుద్ధం ముగించే దిశగా చర్యలు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సియోస్ తెలిపింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది. ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

## చంద్రుడి కక్ష్యలోకి ఆర్టెమిస్-2 మిషన్

ఈస్టర్న్ డేలైట్ టైమ్ అమెరికా కాలమానం ప్రకారం, 6న ఈస్టర్న్ డేలైట్ టైమ్ అమెరికా కాలమానం ప్రకారం, 6న సాయంత్రం 7.07 గంటలకు భూమి నుంచి గరిష్ఠంగా 252,757 మైళ్ల దూరానికి వ్యోమనౌక చేరుకుంటుంది. భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున సుమారు 4.35 గంటల సమయంలో వ్యోమనౌక ఈ గరిష్ఠ దూరానికి చేరుకుంటుంది. దీంతో, ఇది భూమ్మీద నుంచి అత్యధిక దూరానికి చేరిన మానవసహిత యాత్రగా నిలిచిపోతుంది. 1970లో నాసా చేపట్టిన అపోలో-13 మిషన్ కంటే 4,102 మైళ్ల అధిక దూరానికి ఒరాయన్ నౌక చేరుకుంటుంది. ఈ మిషన్‌లో భాగంగా నాసా ఆస్ట్రోనాట్స్ రీడ్ వైస్‌మెన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టీనాతో పాటు కెనడా వ్యోమగామి జెరెమీ హాన్సన్ చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ ఫొటోలు తీయనున్నారు. సాధారణంగా జాబిల్లికి చెందిన ఒకవైపు మాత్రమే భూమ్మీద నుంచి కనిపిస్తుంది. భూమ్మీద నుంచి చూడటం సాధ్యం కాని రెండో వైపును ఫార్ సైడ్ అని శాస్త్రవేత్తలు పిలుస్తారు. తాజా మిషన్‌లో ఆస్ట్రోనాట్స్ ఫార్ సైడ్‌న ఉన్న ఉపరితలాన్ని ఫొటోలు తీయనున్నారు. చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ ఉపరితలానికి 4 వేల మైళ్ల ఎత్తునుంచి ఈ ఫొటోలు తీసుకున్న అనంతరం భూమివైపు తిరుగుప్రయాణం అవుతారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున ఈ ÷÷-లైబై పక్రియ ప్రారంభం అవుతుంది. మిషన్ అనంతరం ఏప్రిల్ 10న వ్యోమగాములు భూమికి చేరుకుంటారు.

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు.

# వంగపల్లి అంజయ్య స్వామికి జాతీయ స్థాయి పదవి

## NHRACCCI నేషనల్ బోర్డ్ డైరెక్టర్గా నియామకం





**ఆలేరు: ఏప్రిల్.6 ప్ర బాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కమిషన్ ఆఫ్ఇండియా (NHRACCCI) జాతీయ బోర్డ్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, తనను నేషనల్ బోర్డ్ డైరెక్టర్గా నియమించిన జాతీయ వ్యవస్థాపక చైర్మన్ అతను దాస్ కి, అలాగే నియామకానికి సహకరించిన నేషనల్ బోర్డ్ డైరెక్టర్ మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ సామ శ్రీధర్ కి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో అనేక ప్రాంతాల్లో మానవ హక్కులకు భంగం కలిగే ఘటనలు పెరుగుతున్నాయని, అవినీతి కూడా మితిమీరుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మానవ హక్కుల పరిరక్షణతో పాటు అవినీతి నిర్మూలననే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సంస్థ కార్యవర్గ సభ్యుడిగా ఉండటం తనకు గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం హైదరాబాద్లో ప్రముఖుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమావేశంలో సంస్థ విధి విధానాలను జాతీయ నాయకుల ఆధ్వర్యంలో వెల్లడించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు సామా శ్రీధర్, లంకలపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, గజవాడ సాయి తేజ, లతా చారి, మొరిశెట్టి మణిదీప్, కాబోయే రాష్ట్ర యువసారథి రావికంటి చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా అంజయ్య స్వామిని పలువురు ఆర్యవైశ్య నాయకులు సన్మానించారు. ప్రముఖ వ్యాపారవేత్త సముద్రాల కుమార్, రఘునాథపురం ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షులు బిజ్జాల విశ్వనాథం, నాయకులు ఇమ్మడి శ్రీనివాస్ తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు, పనికి దూరం చేస్తున్న ఈ - కేవైసీ ని రద్దు చేయాలి


## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



**బీబీనగర్, ఏప్రిల్ 06(ప్రభాత సూర్య):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు ఉపాధి పనికి దూరం చేస్తున్న ఈ - కేవైసీ ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు రెండు పూటల బువ్వ పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబి - జి రామ్ జి చట్టాన్ని తేవడం చాలా దారుణమని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 200 నుండి 250 రూపాయల దాటడం లేదని దీనితో తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్ల లేక, మెడికల్ కిట్టు లేక, నీడ లేక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, పని పరికరాలు ఇచ్చి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరారు. సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఇవ్వాలని నర్సింహ్మా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీబీనగర్ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ డి.సప్న , కార్మికులు కడమంచి లక్ష్మి , కడారి పావని , బోక్క సులోచన , పాక అయిలయ్య , మల్లమ్మ , ఎర్పుల గంగమ్మ , నీరుడు ప్రమీల , పద్మ , చాట్ల హేమలత , సుజాత , నవనీత, కందాడి లలిత, పల్లె బాలమణి , మట్ట భాగ్యమ్మ , మంద్రి పద్మ , బద్దల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్..





**ఆలేరు, ఏప్రిల్ 6 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో భాగంగా పదో వార్డు లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ప్రారంభించారు. కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో శారజిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి, డాక్టర్ సాయి తేజ (ఎంఎల్హెచ్పి), డాక్టర్ సరిత తమ వైద్య బృందంతో కలిసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా స్థానికులకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటువంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు జూకంటి సంపత్, పాకాల మౌనిక హరీష్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి కృషి...

### కూలిన కాంపౌండ్ మరియు కిచెన్ గదిని పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం....

### గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన దురదృష్టకర సంఘటనపై మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణ స్పందన వ్యక్తం చేశారు. సమీపంలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా సెల్లార్ తవ్వకాల నుంచి తీసిన మట్టిని స్కూల్ ప్రహరీ గోడకు ఆనించి వేయడం వల్ల గోడ కూలిపోవడంతో పాటు కిచెన్ గది కూడా తీవ్రంగా దెబ్బతింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న గంగాధర్ రెడ్డి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులు మరియు అధికారులతో చర్చలు జరిపారు. పాఠశాల విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే కూలిన ప్రహరీ గోడ మరియు కిచెన్ గదిని నాణ్యమైన ప్రమాణాలతో పునర్నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదనంగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్మాణ సంస్థలపై కఠిన నిబంధనలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు బలోపేతం చేయడం, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టడం ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, శుభ్రత, భద్రత, తాగునీటి సదుపాయాలు, తరగతి గదుల మరమ్మతులు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలపరచడం తమ బాధ్యతగా భావిస్తున్నామని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు మరియు తల్లిదండ్రులు గంగాధర్ రెడ్డి తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాఠశాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశవ నగర్ ప్రధానోపాధ్యాయురాలు సునీత, స్థానిక నేతలు, కేశవ నగర్ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 06(ప్రభాత సూర్య):** మునుగోడు అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామంలో ఎస్టి ఎస్సి సబ్ ప్లాన్ కింద 10 లక్షల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు సాంక్షన్ చేయించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కుటుంబానికి బియ్యం అందజేసిన కౌన్సిలర్ జూకంటి సంపత్



**ఆలేరు, ఏప్రిల్ 6 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన యెలుగల శ్రీనివాస్ అకాల మరణంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న 11వ వార్డ్ కౌన్సిలర్ జూకంటి సంపత్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన, యెలుగల శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్నే మల్లేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, కమటం రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు బుడిగే సిద్దులు, అయిలి భార్గవ్, వెలమ నవీన్,యెలుగల చందు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు సైదులు ను పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**చౌటుప్పల్, ఏప్రిల్ 6, ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులాల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు తండ్రి బడుగు యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం చౌటుప్పల్ లోని వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ బడుగు యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, దాసరి మనోహర్, కొత్త వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రధాన రహదారి శుభ్రం చేయించిన మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్..



**ఆలేరు ఏప్రిల్ 6 ప్రభాత సూర్య.. :** ఆలేరు పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపుల పేరుకుపోయిన దుమ్ము, మట్టిని మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. అలాగే కార్మికులకు దుమ్ము ధూళితో ఇబ్బందిని చూసి మాస్కులు పంపిణీ చేసి పనులను పరిశీలించారు. దీర్ఘకాలిక దుమ్ము సమస్యను తీర్చేందుకు వ్యాపారులు, వాహనదారులు సహకారం అందించాలని కోరారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బాలమణి భాస్కర్ మాట్లాడుతూ ఇరువైపులా వ్యాపారస్తులకు పాదాచార్లకు ఇబ్బందిగా ఉందని ఉద్దేశంతో మట్టిని తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలేరు మున్సిపల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని అన్నారు. చాలా రోజులుగా పరిష్కారం కాకుండా సమస్యను తీర్చిన చైర్ పర్సన్ కు మరియు పాలకవర్గానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు




## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...

**చందానగర్ ప్రభాత సూర్య :** వేసవి తాపంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. సోమవారం చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, శాంతి భూషణ్ రెడ్డి,మారం వెంకట్, శంకర్ ముదిరాజ్, మారం ప్రసాద్, శ్రీనులతో పాటు పీజేఆర్ స్టేడియం వాకర్స్ తదిరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య వైద్యం అందించాలి.. జూకంటి పౌల్.....



**ఆలేరు ఏప్రిల్ 6 ప్రభాత సూర్య:** వ్యవసాయ కార్మికులకు విద్య వైద్యం ఉచితంగా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌరు డిమాండ్ చేశారు. ఆలేరు మండలంలోని గుండ్లగూడం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ కమిటీ చెక్కిళ్ల అంజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రెక్కల కష్టం నమ్ముకొని వేసవి కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, జబ్బులు వస్తే సరైన వైద్యం అందించడం లేదని, వారి పిల్లలకు చదువుకోవడానికి విద్య అందుబాటులో లేదని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి విబి జీరాంజీ అండ్ పేరుతో కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. మార్చి నుండి ఆగస్టు వరకు ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ వర్తింపజేయాలని 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు 7500 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షుల కేతావత్ స్వరూప, మరిగాడి పాపమ్మ, జూకంటి లక్ష్మి, ఇరగని పుష్పమ్మ చిక్కిళ్ళ గౌరమ్మ ,నాగులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను ప్రారంభోత్సవం చేసిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్...



**కొండాపూర్ ప్రభాత సూర్య :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ-బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గుడ్ లైఫ్ పాలిక్లినిక్ వైద్యులు డా. యం. ప్రశాంత్, డా. కే. కార్తీక్ ల కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బస్తీలలో నివసించే పేద ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. ఆర్థికంగా బలహీన వర్గాల వారు పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితుల్లో, ఇలాంటి పాలిక్లినిక్‌లు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ గుడ్ లైఫ్ పాలిక్లినిక్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు సేవలందించనున్నారన్నారు. జనరల్ ఫిజీషియన్‌తో పాటు పిల్లల వైద్యులు, మహిళల ఆరోగ్య నిపుణులు (గైనకాలజిస్ట్), మరియు ఇతర స్పెషలిస్టులు కూడా అందుబాటులో ఉండనున్నారన్నారు. తక్కువ ఖర్చుతో పరీక్షలు, మందులు అందించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు నాగరాజు, సయ్యద్ ఉస్మాన్, షేక్ ఇమామ్, షేక్ జలీల్, సయ్యద్ ఘని, మంగలి కృష్ణ, సంజు, సయ్యద్ అమీనుద్దీన్, నదీమ్, సంతోష్, విజయ్ కుమార్, అబ్దుల్ రజాక్, హనుమంతు రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# కోహెడ ఫ్రూట్ మార్కెట్ నిర్మించే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదు

**మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



**తుర్కయంజాల్, ప్రభాత సూర్య :** కొహెడలో ఫ్రూట్ మార్కెట్ కోసం కేటాయించిన 200 ఎకరాల భూమిని అడ్డ దారిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట నియోజకవర్గం ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. సోమవారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొహెడలో ఫ్రూట్ మార్కెట్ కు కేటాయించిన స్థలంలో బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కొహెడ ఫ్రూట్ మార్కెట్ పరిరక్షణ, భూ బాధితుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఫ్రూట్ మార్కెట్ భూములను పరిశీలించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హాజరై మాట్లాడారు. ఎల్బీనగర్ లో గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ ఇబ్బందులను, పొల్యూషన్, ప్రజల ఆరోగ్యాలను, రైతుల శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొహెడ లో 200 ఎకరాలలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలని గతంలో కేసీ ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే ఈ భూమి సేకరణలో భాగంగా మార్కెటింగ్ శాఖ ద్వారా సాగులో ఉన్న రైతులకు రూ.10 కోట్ల నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. 2020లో జీఓ 11 ఫ్రూట్ మార్కెట్ ను నోటిఫై చేస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జీఓ విడుదల చేశారని తెలిపారు. ఈ మార్కెట్ నిర్మాణానికి మార్కెటింగ్ శాఖ ద్వారా రూ. 350 కోట్ల నుబ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను అనుసంధానం చేస్తూ ఫిష్, పూలు, కోల్డ్ స్టోరేజ్, రైతులకు విశ్రాంతి గదులు, విదేశాలకు వెళ్లే పండ్లు ప్యాకింగ్ వంటి అంశాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మార్కెట్ నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాల్సింది పోయి.. మార్కెట్ భూమిని అడ్డ దారిన అమ్మేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మూడు వేల కోట్ల రూపాయల విలువ గల భూమిని సీఎం రేవంత్ రెడ్డి టీజీఐఐసీ ఇచ్చి అక్కడ నుంచి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి అయి ఉండి దళారుల కోసమో వ్యాపారుల కోసమో పని చేయకూడదనీ, రాష్ట్రం లో ఉండే లక్షలాది మంది పండ్లు పండించే రైతుల కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ హౌసింగ్ సొసైటీ (దిల్) భూమిలో జనాభా ప్రాతిపదికన తమ వాటా తమకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని, తెలంగాణ హై కోర్టులో కేసు వేశారన్నారు. ఈ కేసు లో థర్డ్ పార్టీ కి భూములు కేటాయించవద్దని హై కోర్టు ఆర్డర్ జారీ చేసిందనీ, కానీ ముఖ్య మంత్రి తన కమీషన్ల కోసం ఫ్రూట్ మార్కెట్ ను కోహెడలోని ఏపీ హౌసింగ్ సొసైటీ (దిల్) భూమిలోకి మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు ఎక్కడ భూములు ఖాళీగా ఉంటే వాటిని కాజేయాలని చూస్తుందన్నారు. అన్ని విధాలుగా రెడీగా ఉన్న ఫ్రూట్ మార్కెట్ ను చెట్లు, గుట్టల్లోకి తరలించడం అన్యాయమన్నారు. ఈ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం వల్ల రాష్ట్రంలో వేలాది మంది రైతులు లబ్ధి పొందుతారని, వేలాది మంది జీవనం సాగిస్తారని తెలిపారు. ఈ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని, ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు. కోర్టు కేసులు ఉన్న భూమి లోకి ఫ్రూట్ మార్కెట్ తరలిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎంత దూరమైన పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక్కడే ఫ్రూట్ మార్కెట్ నిర్మించే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడుతుందని, స్థానిక రైతులు, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కోటి ఎకరాలను ప్రొహిబిషన్ లో పెట్టి రైతుల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. పక్కనే ఉన్న రాందాస్ పల్లి గ్రామంలో సర్వే నంబర్ 41 లో 1200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోహిబిషన్ కింద పెట్టడం జరిగిందన్నారు. దీంతో రైతులు, సాగులో ఉన్న ఎస్సీ, బీసీ లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఖాళీగా ఉన్న భూములను ప్రొహిబిషన్ కింద పెట్టి సెటిల్మెంట్ లకు పాల్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రొహిబిషన్ లిస్టులో నుంచి రైతుల భూములను తీసివేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడే ఫ్రూట్ మార్కెట్ నిర్మించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి తో పోరాటం చేసి నిర్మాణం చేయించాలని, అప్పుడే తుమ్మల రైతుల పక్షపాతిగా ఉంటారన్నారన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు జరిగేందుకు... ప్రజలకు నిజాలను తెలియజేసేందుకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. దిల్ భూముల్లో సాగులో ఉన్న రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,వంగేటి లక్ష్మారెడ్డి,సత్తు వెంకటరమణ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి,జక్క రాంరెడ్డి,దండెం రాంరెడ్డి,కందాడ లక్ష్మారెడ్డి,బిందు రంగారెడ్డి,సంపత్ రెడ్డి,చెవుల దశరథ,కొండ్రు శ్రీనివాస్,ఏనుగు ఆనంద్ రెడ్డి, సామ అమరేందర్ రెడ్డి, ప్రభువర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జ్యోతి జంగయ్య,మోహన్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్. రూమ్ ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనులను పరిశీలించిన :జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**మిర్యాలగూడ ఏప్రిల్ 6:-( ప్రభాత సూర్య):** ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను కోరారు. సోమవారం మిర్యాలగూడ పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు. పరిశీలన సందర్భంగా మిగిలి ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ పి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్రీధర్ రెడ్డి ఉన్నారు .




## హఫీజ్ పేట్ డివిజన్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ బీ.ఎల్. వై.హోమ్స్ వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు ప్రజలకు సేవగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ పాల్గొని జండా ఆవిష్కరణ మరియు హఫీజ్ పేట్ చెరువు వద్ద, మాధవ్ నగర్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ సిద్ధాంతాలు మరియు పార్టీ ప్రధాన లక్ష్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగుల గౌడ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మనోహర్, శ్రీశైలం కురుమ, డివిజన్ అధ్యక్షులు జితేందర్, సీనియర్ నాయకులు రవి గౌడ్, వరప్రసాద్, శ్రీధర్ రావు, శ్రీనివాస్ యాదవ్, పవన్, సలీం, పద్మ, జగన్ గౌడ్, మనోజ్ యాదవ్, విజేందర్, సుబ్బారావు, కుమార్, రమేష్, రామారావు, నరసింహ, శివ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం ..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.



# వీధి వీధినా ఎగిరిన బిజెపి జెండా

**జీహెచ్ఎంసీ 53,56 డివిజన్లలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు • బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి**





**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీల్లో, ఇంజాపూర్ చౌరస్తాలో, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి, జాతీయత, సుశాసనం అనే మహోన్నత సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడిందని, ప్రారంభంలో చిన్న పార్టీగా ఉన్నప్పటికీ, ప్రజల విశ్వాసంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగిందని అన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి భావజాలానికి ప్రేరణగా, అటల్ బిహారీ వాజపేయి దూరదృష్టి నాయకత్వం,లాల్ కృష్ణ అద్వాణి కృషితో పార్టీ దేశవ్యాప్తంగా బలమైన స్థానం సంపాదించిందని నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి, పారదర్శకత,సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా తీసుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తూ, ప్రతి వర్గానికీ న్యాయం జరిగేలా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గ్రామీణాభివృద్ధి నుండి డిజిటల్ ఇండియా వరకు, స్వచ్ఛ భారత్ నుండి ఆత్మనిర్భర్ భారత్ వరకు--ప్రతి రంగంలో దేశాన్ని బలోపేతం చేసే దిశగా పార్టీ కృషి కొనసాగుతోందని వారు అన్నారు. ప్రతి కార్యకర్త నిబద్ధత, త్యాగం, సేవా భావంతో భవిష్యత్తులో కూడా భారతీయ జనతా పార్టీ మరింత శక్తివంతంగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల కార్తీక్ గౌడ్, బచ్చిగల్ల రమేష్,పల్స శ్రావణ్ గౌడ్, కొంద్రు పురుషోత్తం,నందగిరి సురేష్,దార వెంకటేష్,మల్లెల ప్రేమ్ సాయి,భరత్ రెడ్డి,కాంచనమి దాస్, గుండ కృష్ణ, విశాల్ గౌడ్,శివ గౌడ్, అజయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా మద్దతు ధర ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

**మిర్యాలగూడ ఏప్రిల్ 6:-( ప్రభాత సూర్య)** : జిల్లాలో రైతులు అమ్మే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రైస్ మిల్లు ఓనర్లను ఆదేశించారు.సోమవారం మిర్యాలగూడ డివిజన్ వేములపల్లి మండలం సెట్టిపాలెం లోని మహాతేజ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్ని బ్యాగుల నిల్వ గదులను బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకుని, కొనుగోలు చేయాలని మిల్లర్లకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లందరు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం రెండు నుండి మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.



రబీ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు కలిసికట్టుగా పనిచేసి, ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్ధవంతంగా అమలు చేయాలని చెప్పారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రామ్ పతి నాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్ శ్రీరామ్, బి. వెంకటరమణ చౌదరీ ఉన్నారు.

# మాడుగులపల్లి మండలంలో ఐకెపి సెంటర్ల ప్రారంభోత్సవం

**ప్రభాత సూర్య మాడుగులపల్లి (ఏప్రిల్ 6)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలంలోని గారకొండ పాలెం, గుర్రప్పగూడెం, ఆగ మోత్కూర్, చిరుమర్తి, పాములపాడు గ్రామంలో సోమవారం ఐకెపి సెంటర్లను జిల్లా పిడి శేఖర్ రెడ్డి స్థానిక ఎమ్మార్వో సరోజ పావని,యం పి డి ఓ సంగీత ఏపీఎం మధుసూదన్, ఆర్ ఐ శ్యామ్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారుల చేతిలో మోసపోవద్దని ఉద్దేశంతో ఐకెపి సెంటర్లను( దాన్యం కొనుగోలు) ఏర్పాటు చేసి ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేస్తుందని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేటువంటి రైతులు దాన్యంలో తాలు ఉండకుండా అలాగే ధాన్యం మగ్గకుండా చూసుకోవాలని కోరారు. కొనుగోలు చేసేటటువంటి సంఘాలు కాంటా విషయంలో రైతులని ఎలాంటి మోసాలకు పాల్పడకుండా 40 కె జి700గ్రా తూకంతో కొనుగోలు చేసుకోవాలని





సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సీసీలు సత్యనారాయణ సంఘ బంధం మండల అధ్యక్షురాలు కొండ సావిత్రమ్మ వివోఏ సోమయ్య గారకుంటపాలెం వివోఏ లలిత గుర్రప్పగూడెం వివోఏ రేణుక వివోఏ పతని సైదులు చిరుమర్తి వివోఏ యాదమ్మ పాములపాడు ఆగా మోత్కూర్ సర్పంచ్ అండెం యాదయ్య చిరుమర్తి సర్పంచ్ కూరెల్ల నాగమణి వార్డ్ మెంబర్లు ఎల్లమ్మ లావణ్య తాళ్లపల్లి సత్యనారాయణ షేక్ సైరా నా బేగం నాగుల్ పాషా మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం మాజీ వార్డ్ నెంబర్ వద్ది రామకృష్ణ స్థానిక , నాయకులు,రైతులు పాల్గొనడం జరిగింది. చిరుమర్తి గ్రామ వార్డు మెంబర్ షేక్ సైరా నా బేగం నాగుల పాషా ఐకెపిలో పనిచేసే అమాలి కూలీలకు మాస్కుల పంపిణీ చేయడం జరిగింది.




# నూతన వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ ప్రారంభం



**ఆలేరు, ఏప్రిల్ 6 ప్రభాత సూర్య :** ఆలేరు మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ పరిపాలన, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు బోగ గణేష్, మహమ్మద్ అల్తాఫ్, పవన్ కుమార్, సాయికుమార్‌లు శిక్షణ అందించారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

# బిటి రణధీవే జీవితం స్ఫూర్తిదాయకం


**సీఐటీయు నేతలు మల్లేష్, గౌతమ్ రెడ్డి**



**మిర్యాలగూడ ఏప్రిల్ 6:-( ప్రభాత సూర్య):** అఖిలభారత కార్మిక సంఘ వ్యవస్థాపకులు బిటీ రణదీవే జీవితం కార్మిక లోకానికి కాక యువతకు కూడా స్ఫూర్తిదాయకమని సిఐటియు నాయకులు డి.మల్లేష్, మల్లు గౌతమ్ రెడ్డి తెలిపారు.సోమవారం బిటి రణదీవి 36వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రణదివే 1928లో రహస్యకలాపాలు కొనసాగిస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చేరాడన్నారు. అదే సంవత్సరం బొంబాయిలో అఖిలభారత వృత్తి సంఘపు కాంగ్రేసులో పేరొందిన నాయకుడయ్యాడని, ముంబైలోని వస్త్రపరిశ్రమ కార్మికుల, గిర్ని కామ్‌గార్ సమాఖ్యలో, రైల్వే కార్మికుల పోరాటాల్లోనూ క్రియాశీలకంగా కృషి చేశారన్నారు.1946 ఫిబ్రవరిలో నౌకాదళ తిరుగుబాటుకు మద్దతుగా సార్వత్రిక సమ్మెను నిర్వహించడంలో రణదివే ప్రధాన పాత్రను పోషించాడని వారు వివరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.మంగారెడ్డి భావండ్ల పాండు, సిఐటియు నాయకులు టీ.రామ్మూర్తి, ఎన్.వేణుధర్రెడ్డి, ఏఎస్ రావు, రామచంద్రు, శ్రీనివాసు, కృష్ణ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఉద్యోగుల కాన్ఫిడెన్సియల్ రిపోర్ట్ వచ్చిన తర్వాతనే పదోన్నతులు

**మిర్యాలగూడ ఏప్రిల్ 6:-( ప్రభాత సూర్య) :** విద్యుత్ ఉద్యోగుల కాన్ఫిడెన్సియల్ రిపోర్ట్ తీసుకున్న తర్వాతనే డిపిసి నిర్వహించి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీనివాస్ మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారికి సోమవారం సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల కాంఫిడెన్సియల్ రిపోర్ట్ తోపాటు హెడ్ క్వార్టర్స్ లో నివాస ధృవీకరణ పత్రం సమర్పించిన తర్వాతనే డి పి సి నిర్వహించాలని కోరినట్టు తెలిపారు. హెడ్ క్వార్టర్ లో ఉండాలని నిబంధనలు విద్యుత్ శాఖలో ఉన్న ఎవరు పాటించడం లేదన్నారు. హెడ్ క్వార్టర్ లో ఉంటున్నట్టు ధృవీకరణ అద్దె చెల్లింపు రశీదులు సమర్పిస్తేనే పదోన్నతి కల్పించాలని లేకుంటే జరగ బోయే పరిణామాలకు బాధ్యులు అధికారులవుతారని తెలియజేసినట్టు అన్నారు ఈ విషయం పై రాష్ట అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.చంద్ర రావు టీజీఎస్పడీసీల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టి కీ తీసుకుని వెళతామని తెలిపారు.



# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల సెక్రటరీ కార్యదర్శి బడుగు సైదులు గారిని పరామర్శించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 6)ప్రతినిధి :** మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల కార్యదర్శి బడుగు సైదులు తండ్రి బడుగు యాదగిరి అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తు వారి యొక్క కుటుంబాన్ని చౌటుప్పల్ లోని ఆయన నివాసంలో పరామర్శించిన అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కన్వీనర్ జాజుల లింగంగౌడ్ నివాళులర్పించారు. వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బోల్లపెల్లి స్వామి ఉన్నారు.



## ఆలేరు భవాని జువెలరీలో దొంగతనం యత్నం విఫలం...

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని భవాని జువెలరీ షాప్‌లో బంగారం దొంగతనం యత్నం విఫలమైంది. కస్టమర్‌గా వచ్చిన షేక్ అబ్బాస్ ఆలీ (55), నగలు చూపిస్తున్న సమయంలో బంగారం లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించగా, యజమాని కుమారుడు వెంటాడి పట్టుకున్నాడు. స్థానికులు చేరుకుని దొంగను అదుపులోకి తీసుకోగా, సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రేణుక రాజు



**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ జిల్లా కేంద్రంలో సోమవారం కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ రేణుక రాజు, పిడి రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించారు. రైతులు తేమ, తాలు లేని నాణ్యమైన ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు.

## పన్నుల ఎగవేతపై సీరియస్

### రెవన్ పోర్టల్ అభివృద్ధికి నిర్ణయం

హైదరాబాద్‌ఏప్రిల్ : పన్నుల ఎగవేతను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సీఎస్ నేతృత్వంలో రెవెన్యూశాఖ విభాగాల కార్యదర్శులతో అధ్యయన కమిటీని నియమించింది. ఆదాయం తెచ్చే శాఖలన్నింటినీ కలిపి 'రెవన్' పోర్టల్ అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. శాఖల మధ్య డేటా మార్పిడి, పర్యవేక్షణకు పోర్టల్ రూపకల్పనపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. స్థానిక సంస్థలు వినోదపు పన్ను వసూలు, యూపీఐ, పీవోఎస్ లావాదేవీలపై నిఘా పెట్టేలా కొత్త చట్టం ఏర్పాటు తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది. 30 రోజుల్లో ప్రాథమిక, 60 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

## ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడవు

### సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ఆర్ఎన్ఎ): పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రిబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రిబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది. ట్రిబ్యునల్స్ పనితీరుకు సంబంధించిన పరిపాలనాపరమైన అంశాలనూ పర్యవేక్షించాలని సూచించింది. ఓటర్లు ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ తమ అప్పీళ్లను దాఖలు చేయడానికి వీలుగా రసీదులు జారీ చేయాలని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని ఆదేశించింది. మరోవైపు ఓటర్ల జాబితాలోని పేర్లు తొలగించడం లేదా కొత్త పేర్లను చేర్చడంపై వచ్చే అప్పీళ్లను విచారణ చేయడానికి 19 అప్పీలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేసినట్లు సుప్రీం కోర్టుకు ఎన్నికల సంఘం తెలియజేసింది

## పిడుగుపాటుకు మరొకరు బలి

### మార్కాపురంలో కన్నయ్య అనే వ్యక్తి మృతి

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో వరుస పిడుగుపాటులు తీవ్ర విషాదాన్ని మిగుల్చు తున్నాయి. ఆదివారం శ్రీకాకుళం, తిరుపతి జిల్లాల్లో పిడుగులు పడి ముగ్గురు మృతిచెందారు. కాగా, సోమవారం మార్కాపురం జిల్లాలోనూ ఘోర విషాదం చోటు చేసుకుంది. పుల్లలచెరువులోని మొక్కజొన్న ఫ్యాక్టరీపై పిడుగుపడింది. పిడుగుపాటుకు గురై కన్నయ్య(28) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన వారిని యర్రగొండపాలెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆదివారం నాడు శ్రీకాకుళం జిల్లా మందస మండలం బి.కేసుపురంలో భారీ వర్షం కురిసింది. అప్పటికే పొలం పనుల కోసం వెళ్లిన తల్లీకుమార్తె మడియ కృష్ణవేణి(35), మడియ యోగేశ్వరి(15) వర్షం కారణంగా చెట్టు కిందకు వెళ్లారు. ఆ సమయంలో భారీ పిడుగుపడి వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. అలాగే తిరుపతి జిల్లాలోనూ పిడుగుపాటు ఓ వ్యక్తి మృతిచెందాడు. శ్రీకాళహస్తి మండలం కలవగుంటలో ఈ ఘటన చోటు చేసుకుంది.

# ఆరోగ్య వారోత్సవం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఆహార భద్రత లో భాగంగా ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం జిల్లా ఆహార భద్రత నియంత్రణ శాఖ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వరకు ఈట్ రైట్ స్టే హెల్తీ పేరున నిర్వహించిన నడక ను క్లాక్ టవర్ వద్ద జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దైనందిన జీవితంలో ఆహారంతో పాటు, వ్యాయామం చాలా అవసరమని ,అలాగే ప్రజలు కల్తీ ఆహారం బారినపడకుండా ఆహార పదార్థాలు కొనే ముందు జాగ్రత్తగా చూసి కొనుగోలు చేయాలని, నాణ్యతను, ఎక్స్పైరీ డేట్ ను చూడాలని, ఎక్కడైనా ఆహార వస్తువులు కల్తీ అయినట్లయితే తక్షణమే ఫిర్యాదు చేస్తే వెంటనే ఆహారభద్రత అధికారులకు ఫోన్ చేస్తేఆహార భద్రత అధికారులు దాడులు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రజల ఆరోగ్య సంరక్షణకై నల్గొండ పట్టణంలో సుమారు 100 మంది వీధి వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ శాఖ తరపున లైసెన్సులు మంజూరు చేసినట్లు ఆయన తెలియజేయడమే కాకుండా వీధి వ్యాపారులకు లైసెన్స్ లు అందజేశారు. ఆహారం కల్తీ కావడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉందని, అందువల్ల ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని కల్తీ లేకుండా ఆహార పదార్థాలు అమ్మాల్సిన అవసరం



ఉందని వ్యాపారులకు సూచించారు. ప్రజలు, వ్యాపారులు అందరికీ అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవం నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే "ఈట్ రైట్ స్టే హెల్తీ" నడక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, అలాగే ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రచార వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు .ఈ ప్రచార వాహనం పది రోజులపాటు, జిల్లా వ్యాప్తంగా పర్యటించి ప్రజలలో కల్తీ ఆహార వస్తువుల వల్ల జరిగే ప్రమాదాలు, కల్తీ ఆహార పదార్థాలు కొనకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల పై వివరిస్తుందని తెలిపారు. ఆహార భద్రత జోనల్ అధికారి జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత, డాక్టర్లు, తదితరులు ఈ నడక కార్యక్రమంలో పాల్గొన్నారు.






## వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావుకి

# దళితరత్న అవార్డుతో ఘన సత్కారం

### విద్యాభివృద్ధి సామాజిక సేవకు గుర్తింపు

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యాభివృద్ధి సమాజ సేవలో విశేష కృషి చేసి దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావు కి ప్రతిష్టాత్మక దళితరత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య సామాజిక చైతన్యం యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారికి దళితరత్న అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సామాజిక అవగాహన కార్యక్రమాలు యువతకు మార్గనిర్దేశం వంటి పలు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు గుర్తింపు పొందుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కలిగించిందని భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని సమ సమాజ స్థాపన కోసం నా వంతుగా కృషి చేస్తానని పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాస రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు సూపర్నెంట్స్ అలీముద్దీన్ బాలసానిరెడ్డి ఏఎస్సిడిఓ మోహన్ కళ్యాణ్ అల్లిబిల్లి మహేందర్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశురాం పలువురు ప్రజాప్రతినిధులు సామాజిక కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు. దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి రుక్మారావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# చంద్రబాబు చేతిలో ఐదూళ్ల భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచుకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి.



# ఏసీల ధరలకు రెక్కలు..

## 12 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించిన బ్లూస్టార్

హైదరాబాద్: ఎయిర్ కండిషనర్ల(ఏసీ) ధరలకు రెక్కలొచ్చాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కమోడిటీ ఉత్పత్తులు భగ్గుమనడంతో దేశవ్యాప్తంగా ఏసీ ధరలు భారీగా పెంచుతున్నాయి. ఇప్పటికే పలు సంస్థలు 10 శాతం వరకు ధరలు పెంచుతున్నట్టు ప్రకటించగా.. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఏసీల తయారీ సంస్థ బ్లూస్టార్ కూడా చేరింది. కంపెనీకి చెందిన ఏసీల ధరలను 12 శాతం వరకు పెంచుతున్నట్టు కంపెనీ గ్రూపు ప్రెసిడెంట్ మోహిత్ సుద్ తెలిపారు. రాగి, అల్యూమినియంతోపాటు నూతన విద్యుత్ నిబంధనలు అమలు చేయడంతో సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ఏసీల ధరలను పెంచాల్సి వస్తున్నదన్నారు. దీంతో ఫైవ్-స్టార్ ఏసీలు కనిష్ఠంగా 5 శాతం వరకు గరిష్ఠంగా 15 శాతం వరకు సవరించినట్టు చెప్పారు. జీఎస్టీని 10 శాతానికి తగ్గించడంతో ఏసీల ధరలు దిగొచ్చాయని, కానీ యుద్ధ ప్రభావంతో వీటి ధరలు 15 శాతం పెరగడంతో మొత్తంగా గతేడాదితో పోలిస్తే వీటి ధరలు 5 శాతం వరకు అధికమయ్యాయన్నారు.రాష్ట్ర మార్కెట్లోకి నూతన శ్రేణి రూమ్ 125 రకాల ఏసీలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ఏసీల అమ్మకాలు 5 శాతం పడిపోయే అవకాశాలున్నాయని, ప్రధానంగా ధరలు పెరుగడం, వర్షాభావ పరిస్థితులు కూడా మరో కారణమన్నారు.

# కోటక్ మహీంద్రాలో భారీ కుంభకోణం కలకలం




ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో జరిగిన రూ. 590 కోట్ల భారీ కుంభకోణం మరువకముందేమరో బ్యాంకులో జరిగిన భారీ మోసం కలకలం రేపుతోంది. హర్యానాలో కొటక్ మహీంద్రా బ్యాంక్‌లో రూ. 160 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీఐ) కుంభకోణం వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి హర్యానాలోని పంచకుల మునిసిపల్ కార్పొరేషన్, కొటక్ మహీంద్రా బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల విలువ దాదాపు రూ. 160 కోట్లు. అయితే, ఎఫ్‌డీల్లో జమ చేసిన నిధులు అసలు డిపాజిట్టే కాలేదు. నకిలీ పత్రాలు సృష్టించి ఆ సొమ్మును ఇతర మోసపూరిత ఖాతాలకు మళ్లించారు. ఇందుకోసం హర్యానాకు చెందిన పంచకుల మున్సిపల్ కార్పొరేషన్‌కు నకిలీ పత్రాలను జారీ చేశారని అధికారులు గుర్తించారు. ఈ భారీ మోసంలో బ్యాంక్ ఉద్యోగులతో పాటు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల ప్రమేయం కూడా ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

**వెలుగులోకి ఎలా వచ్చింది?**

రూ. 58 కోట్ల విలువైన ఒక ఖీణ గడువు ముగిసిన తర్వాత, ఆ మొత్తాన్ని తమ ఖాతాకు బదిలీ చేయాలని కార్పొరేషన్ బ్యాంకును కోరినప్పుడు ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. బ్యాంకు స్టేట్‌మెంట్ ప్రకారం బదిలీ పూర్తయినట్లు చూపించినప్పటికీ, ఆ నిధులు కార్పొరేషన్ ఖాతాకు చేరలేదు. ఆరా తీస్తే ఆ బ్యాంక్ స్టేట్‌మెంట్ కూడా నకిలీదేనని నిర్ధారణ అయ్యింది.డబ్బు మాయమైపోయిందని తేలింది. ఈ వ్యవహారంలో బ్యాంకు జారీ చేసిన ఖీణలన్నీ నకిలీవని, ఖాతాలో అసలు నిధులే లేవని గుర్తించారు. నకిలీ పత్రాలను ఉపయోగించి బ్యాంకు ఉద్యోగులు చాలాకాలం పాటు ఈ నిధుల దుర్వినియోగాన్ని దాచిపెట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి.తమ ఎఫ్‌డీ నిధులను బదిలీ చేయమని బ్యాంకును కోరినప్పుడే ఈ వ్యవహారం బైటపడిందని, పంచకుల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కుమార్ తెలిపారు. ఇదే విషయాన్ని స్టేట్ విజిలెన్స్‌కు నివేదించారు. బ్యాంక్‌పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడంతో పాటు, ఆ బ్యాంక్‌ను ప్రభుత్వ పనుల నుండి తొలగించాలని (ఎవ-వఎజుఖఅవశ్రీ) హర్యానా ప్రభుత్వాన్ని కోరారు.

# గ్యాస్ కొరతకు చెక్.. 20 శాతం పెరిగిన కేటాయింపు!



భారతదేశంలో వాణిజ్య ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల లభ్యతను మరింత బలపరచడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వెల్లడించింది. ఇందులో భాగంగానే.. దేశవ్యాప్తంగా కమర్షియల్ సరఫరాను పెంచే నిర్ణయం తీసుకుంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అదనంగా 20% కమర్షియల్ సిలిండర్ల కేటాయింపును ఆమోదించింది. దీంతో మొత్తం కేటాయింపు సగటు నెలవారీ అవసరంలో 50%కి పెరిగింది. ఈ పెంపు వలన వాణిజ్య రంగాలకు గ్యాస్ సరఫరా మరింత స్థిరంగా, సమృద్ధిగా అందుబాటులో ఉంటుంది. ఇకపై హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సేవలు వంటి రంగాలు గ్యాస్ కొరత నుంచి విముక్తి పొందే అవకాశం ఉంటుంది. కాగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ గ్యాస్ సిలిండర్లను సమయానికి, సులభంగా అందేలా చర్యలు తీసుకుంటోంది. ఈ నిర్ణయం వల్ల వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను అంతరాయం లేకుండా కొనసాగించగలుగుతాయి. అంతేకాకుండా, వినియోగదారులకు ఆహారం, ఇతర సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చేస్తుంది. గ్యాస్ కొరత కారణంగా ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయి. ధరల స్థిరత్వం కూడా మెరుగుపడే అవకాశం ఉంది.

# గల్ఫ్ ఉద్రిక్తతల ప్రభావం


## రూపాయి, ద్రవ్యోల్బణ దెబ్బకు వడ్డీరేట్లు పైపైకి?

న్యూఢిల్లీ: ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి (60 బేసిస్ పాయింట్లు) పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హొర్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది.




**4.6 శాతానికి ద్రవ్యోల్బణం!**

ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయగలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హొర్ముజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్ధం (ఏప్రిల్ 15) వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది. దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగదారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగుతుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది.



# నెలకు అద్దె ఏ రూ.1.2 లక్షలు!

కలల నగరం ముంబైలో అద్దె కోసం ఇల్లు దొరకడం ఒక ఎత్తయితే, దాని అద్దె చెల్లించడం మరో ఎత్తు. సామాన్యుడి నెల జీతం కంటే కొన్ని ప్రదేశాల్లో ఇక్కడ అద్దెలే ఎక్కువగా ఉంటాయన్నది జీర్ణించుకోలేని వాస్తవం. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో ముంబై జీవన ప్రమాణాలు, అద్దె భారం గురించి చర్చకు తెరలేపింది. ప్రముఖ వ్లాగర్ ఆర్య కొఠారి తన ఇన్‌స్టాగ్రామ్ సిరీస్ 'రెంట్ ఇన్ ముంబై - ఈపీ 4' లో భాగంగా అంధేరీ వెస్ట్ ప్రాంతంలో ఒక యువతిని ఇంటర్వ్యూ చేశారు. ఆ ప్రాంతంలో ఒక 3బీహెచ్‌కే (మూడు పడకగదుల) ఫ్లాట్ కోసం ఆమె నెలకు ఏకంగా రూ.1.2 లక్షలు అద్దె చెల్లిస్తున్నట్లు వెల్లడించడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఆ విశాలమైన గది, ఆధునిక వంటగది చూస్తుంటే ముంబై వంటి నగరంలో అది ఎంత లగ్జరీనో అర్థమవుతుంది. ఈ వీడియోపై సోషల్ మీడియాలో భిన్నమైన స్పందనలు వస్తున్నాయి. 'ముంబైలో అద్దె కట్టడమే ఒక పూర్తిస్థాయి ఉద్యోగంలా మారిపోయింది' అని ఒక యూజర్ వ్యాఖ్యానించారు. 'ఒకరికి రూ. 1.2 లక్షల అద్దె సౌకర్యం కావచ్చు, మరొకరికి రూ.80 వేల జీతంతో బతకడమే పెద్ద పోరాటం కావచ్చు' అని మరికొరు అన్నారు.

# జియో.. జెరోధా.. ?కొత్త మ్యూచువల్ ఫండ్‌లు




జెరోధా మ్యూచువల్ ఫండ్ నుంచి నిఫ్టీ మిడ్‌స్మాల్‌క్యాప్ 50:50 ఇండెక్స్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫర్ 23న ప్రారంభం కానుంది. ఏప్రిల్ 6 వరకు పెట్టుబడులకు అందుబాటులో ఉంటుంది. ఇన్వెస్టర్లు రూ.100 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఈ ఫండ్‌ను కేదార్‌నాథ్ మిరాజ్‌కార్ నిర్వహించనున్నారు. ఈ ఫండ్ అధిక రిస్క్ కిందకు వస్తుంది. నిఫ్టీ మిడ్‌స్మాల్‌క్యాప్ 400 50:50 ఇండెక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. కనుక సూచీ రాబడులే ఈ పథకం పనితీరుకు ప్రామాణికంగా ఉంటాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ విభాగంలో బలమైన వృద్ధి అవకాశాలున్న కంపెనీల్లో దీర్ఘకాలం పెట్టుబడుల ద్వారా మెరుగైన సంపద సృష్టించుకోవాలని భావించే ఇన్వస్టర్లకు ఈ పథకం అనుకూలంగా ఉంటుంది.

**జియో బ్లాక్‌రాక్ లార్జ్‌క్యాప్ ఫండ్**

జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా జియో బ్లాక్‌రాక్ లార్జ్‌క్యాప్ ఫండ్‌ను తీసుకొచ్చింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ ఈ నెల 24న ప్రారంభమై, ఏప్రిల్ 7న ముగుస్తుంది. లార్జ్‌క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడిని వృద్ధి చేయడం ఈ పథకం ఉద్దేశ్యం. బీఎస్ఈ 100 ఇండెక్స్ (టీఆర్ఐ) ఈ పథకం పనితీరుకు ప్రామాణికం. తన్వి కచేరియా, సాహిల్ చౌదరి ఈ పథకానికి మేనేజర్లుగా వ్యవహరించనున్నారు. డైరెక్ట్‌ప్లాన్ (మధ్యవర్తుల ప్రమేయం లేని), గ్రోత్ ఆప్షన్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. కనీసం రూ.500 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. లార్జ్‌క్యాప్ కంపెనీల్లో 80--100 శాతం వరకు, 0--20 శాతం మేర ఇతర కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది.

# 30 రోజుల రీఛార్జ్ తప్పనిసరి!

మొబైల్ వినియోగదారుల ప్రయోజనాలే పరమావధిగా టెలికాం రంగంలో మార్పులకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో రాజ్యమేలుతున్న 28 రోజుల రీఛార్జ్ ప్లాన్ల స్థానంలో పూర్తి 30 రోజుల వ్యాలిడిటీ కలిగిన ప్లాన్లను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టెలికాం ఆపరేటర్లపై కేంద్రం ఒత్తిడి పెంచుతోంది. ఇటీవల రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా లేవనెత్తిన అంశాలపై కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సానుకూలంగా స్పందించారు. సాధారణంగా నెల అంటే 30 లేదా 31 రోజులు ఉంటుంది. కానీ, టెలికాం కంపెనీలు నెలవారీ ప్లాన్ పేరిట 28 రోజుల వ్యాలిడిటీనే ఇస్తున్నాయి. దీనివల్ల వినియోగదారుడు ఏడాదికి 12 సార్లు కాకుండా 13 సార్లు రీఛార్జ్ చేయాల్సి వస్తోందని రాఘవ్ చద్దా పార్లమెంటులో గళమెత్తారు. ఆయన లేవనెత్తిన అంశాలు కింది విధంగా ఉన్నాయి.

ఒకరోజుకు 2 జీబీ డేటా ఇస్తే వినియోగదారుడు 1.5 జీబీ మాత్రమే వాడితే మిగిలిన 0.5 జీబీ అర్ధరాత్రికి మాయమైపోతోంది.

ది వినియోగదారుడిని వంచించడమే. ఉపయోగించని డేటాను మరుసటి రోజుకు క్యారీ ఫార్వర్డ్ చేయాలి.

రీఛార్జ్ గడువు ముగిసిన వెంటనే ఇన్‌కమింగ్ కాల్స్ నిలిపివేయడం సరికాదు. కనీసం ఏడాది పాటు ఇన్‌కమింగ్ సదుపాయం ఉండాలి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నిబంధనల ప్రకారం.. ప్రతి ఆపరేటర్ తమ ప్లాన్ల జాబితాలో కచ్చితంగా 30 రోజుల ప్లాన్‌ను చేర్చాలని మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. 'కంపెనీలు అందించే ప్లాన్ ఆప్షన్లలో కచ్చితంగా 30 రోజుల ప్లాన్ ఉండాలి. ఈ నిబంధనను కంపెనీలు పాటిస్తున్నప్పటికీ వాటిని వినియోగదారులకు తెలిసేలా మరింతగా మార్కెటింగ్ చేయాలని కోరుతున్నాం' అని జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు.

2022లోనే ట్రాయ్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ప్రతి టెలికాం సంస్థ ప్లాన్ వోచర్లు, ప్రత్యేక టారిఫ్ వోచర్లు, కాంబో వోచర్ల రూపంలో కనీసం ఒక 30 రోజుల ప్లాన్‌ను అందుబాటులో ఉంచాలి. ప్రస్తుతం 'టారిఫ్ ఫోర్బేరెన్స్' విధానం అమలులో ఉండటంతో ధరలు, సర్వీసు నిబంధనలు నిర్ణయించుకునే స్వేచ్ఛ ఆపరేటర్లకు ఉంది. అయినప్పటికీ, వినియోగదారులను ఇబ్బంది పెట్టకుండా ట్రాయ్ నిరంతరం పర్యవేక్షిస్తోంది. పార్లమెంటులో ఎంపీలు లేవనెత్తిన అభ్యంతరాలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో.. రీఛార్జ్ వ్యాలిడిటీ పీరియడ్, ఇన్‌కమింగ్ కాల్స్ నిలిపివేత అంశాలను ట్రాయ్ ప్రస్తుతం పునసమీక్షిస్తోంది. ఒకవేళ రెగ్యులేటర్ కఠిన నిర్ణయం తీసుకుంటే ఇకపై మొబైల్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా డేటా వినియోగంలోనూ పారదర్శకత వచ్చే అవకాశం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.